422) సామంతం/కాపి

ప|| ఇందుకా కోరి పుట్టె యిట్టిబదుకు | పొందుల శ్రీహరితోడి పొత్తుల మాబదుకు ||

చ|| బడబాగ్ని ఆకటిబారిబడ్డబ్రదుకు | పడతులకూటముల బడ్డబదుకు |
వొడలి తోలునెమ్ముల వొడిగట్టేబదుకు | బడి బుణ్యపాపాలపైతరవు బదుకు ||

చ|| నాలుక గడచితేను నరకపుబదుకు | మూలమలమూత్రాల మూటగట్టేబదుకు |
కాలము నడిపి వూర్పుగాలిబుచ్చేబదుకు | పాలుమాలేయింద్రియాల పంగెమాయ బదుకు ||

**********************************************************************************************



**********************************************************************************************

చ|| ఇంపుసుఖదుఃఖాల యెండనీడబదుకు | మంపుగామక్రోధాలమాటు బదుకు |
జంపుల శ్రీవేంకటేశుశరణు చొరగ నేడు | సొంపు లిన్నిటా మాకు సుఖమాయ బదుకు ||